తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
7 ఏప్రిల్ 2024
పేజీలు : 08







సర్వేనబర్ 315లో ప్రభుత్వ స్థలములో వెలుస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

## నిర్లక్ష్యానికి మారుపేరు మల్కాజిగిరి
# తహసిల్దార్ కార్యాలయం

- ప్రభుత్వ స్థలాలను కాపాడలేని ఎమ్మార్వో
- కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు క్యూ
- ప్రైవేట్ వ్యక్తుల చేతిలో రికార్డు రూమ్

నిర్లక్ష్యానికి మారుపేరుగా మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయం మారింది. అధికారుల నిర్లక్ష్యానికి అమాయక ప్రజలు కార్యాలయం చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారు.ఇక్కడి అధికారుల వ్యవహార శైలి చూసి స్థానికులు కార్యాలయానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు, ఏదైనా ప్రశ్న అడిగితే సమాధానం చెప్పలేక,ప్రజలకు అందుబాటులో ఉండక ఇక్కడి తహసిల్దార్ ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నాడు.




మెయిన్‌లో

# పైసలిస్తవా.. కేసు రాయలా..

## ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ మాదాపూర్ ఎస్ఐ

- మాదాపూర్ ఎస్ఐ రంజిత్ కుమార్, రైటర్ విక్రమ్ అవినీతి లీలలు
- 20 వేళ్లు లంచం తీసుకుంటూ పట్టుబడిన పోలీసు అధికారి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి ) :** మాదాపూర్ పోలీస్ స్టేషన్ అవినీతి అధికారులు ఏసీబీ వలకు చిక్కారు. లంచం తీసుకుంటుండ గా మాదాపూర్ ఎస్ఐ రంజిత్ ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్ఐ రంజిత్ తో పాటు రైటర్ విక్రమ్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వారిద్దరినీ మిగితా 2లో



## త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా
# కార్యచరణ ప్రణాళిక చేపట్టాలి

### రంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6(జనంసాక్షి):** తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని, రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ నియమితులైన రాష్ట్ర రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయ, అధికారులకు సూచించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి తాగునీటి మిగితా 2లో



## చేవెళ్ల భారాస ఎంపీ అభ్యర్థి కాసానిని
# గెలిపించుకుందాం

- కెసిఆర్ పుణ్యమా అని, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డిలు గెలుపొందారు. అదే ప్రజలు ఓడిస్తారన్నారు.
- అధికారంలో పార్టీ ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లకు ముగ్గురేసి పోటీపడ్డారు
- పది ఏళ్లలో పార్టీలో సంతోషంగా ఉండి.. పార్టీ ఓడినంత మాత్రాన పార్టీ విడుతారా
- ఈ నెల 13న జరిగే చేవెళ్ల బహిరంగ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

2



# కార్పొరేటర్ మేడం కృపయా ధ్యాన్ దో

- కుషాయిగూడ లో ప్రమాదకరంగా మారిన కరెంటు సమస్యలు పరిష్కరించండి

**కాప్రా, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** ప్రమాదకరమైన కరెంటు సమస్యల సుడిగుండంలో కుషాయిగూడ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఏడాది కాలంగా ప్రమాదకరంగా మారిన సమస్యల గురించి స్థానికులు పలుమార్లు ప్రజా ప్రతినిధులకి విద్యుత్ అధికారులకు పరిష్కారం చూపాలని నెత్తి నోరు కొట్టు కుంటూ మొరపెట్టుకున్న చీమ కుట్టినట్లు అయినా లేకపోవడం దురదృష్టకరం. కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి గుడి పక్క వీధిలో కూలేందుకు సిద్ధమన్నట్లుగా ఎలక్ట్రికల్ స్తంభం ఓవైపున ప్రమాద



కరంగా వంగిపోయి ఉంది. ఇంకో నాలుగు వీధుల అవతలికివస్తే స్ట్రీట్ లైట్లుకు సంబంధించిన ఆన్ ఆఫ్ ఫ్యూజ్ బాక్స్ శిధిలావస్థకు చేరి వైర్లు తేలి ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ప్రమాదం పొంచి ఉంది, అధికారులకు ఫిర్యాదు చేస్తే పొంతన లేని సమాధానాలు ఇస్తున్నా రు. ఇకనైనా జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఎలక్ట్రికల్ స్ట్రీట్ ల విభాగం, కుషాయిగూడ ట్రాన్స్కో అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కుషాయిగూడ కాలినివాసులు మొరపెట్టుకుంటున్నారు.

# త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా....

సరఫరా పై మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయేంద్ర బోయ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును అనునిత్యం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రత్యేక దృష్టిసారిస్తూ మీరంతా మీమీ స్థాయిలో బాగా పని చేయాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు అస్కారం లేకుండా బాధ్యతాయుతంగా, అంకిత భావంతో ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని సూచించారు. అవసరమైన చోట నీటి రవాణా కోసం ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలకు, వాటర్‌వర్క్స్ కార్యాలయాలకు, వచ్చే ఫిర్యాదులను రిజిస్టరులో నమోదు చేయాలని,రిజిస్టరులో నమోదు చేయడం ద్వారా రోజుకు ఎన్ని ఫిర్యాదులు వచ్చినవి, వచ్చిన వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగినదని స్పష్టంగా తెలుస్తుందనిసూచించారు.

జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ, వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు తగ్గిపోతాయని, ఈ సమయంలో ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించమన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని తండాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడితే నీటి సమస్యను పరిష్కరించడం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెం. 9347492260కు ఫోన్ ద్వారా గాని, వాట్సప్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలుచేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తామని అన్నారు. జిల్లా స్థాయిఅధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలనిసూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషత్ సీఈఓకృష్ణరెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, డీఆర్డీఏ పిడి శ్రీలత, మున్సిపల్ కమిషనర్లు, వాటర్ వర్క్స్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పైసలిస్తవా.. కేసు రాయలా..

అధికారులు విచారిస్తున్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఏసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం...సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి సాయి నగర్ లో నివాసం ఉంటున్న లక్ష్మణ్ నాయక్ ఈ మధ్యనే ఇంటి నిర్మణా పనులు చేపట్టడం జరిగింది. అయితే లక్ష్మణ్ నాయక్ చేపడుతున్న ఇంటి నిర్మాణ స్థలం ఆయనది కాదని, తనదని పేర్కొంటూ సుధ అనే మహిళ మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. ఈ కేసు విషయంలో మాదాపూర్ ఎస్ఐ రంజిత్ కుమార్ లక్ష్మణ్నాయకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కు రావాలని హుకుం జారీ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తనకు 41సిఆర్ పిసి నోటీసును అందజేసి మేటర్ ను సెటిల్ చేసుకోవాలని, ఇందుకుగాను తమకు కేసు విషయంలో లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్ఐ రంజిత్ కుమార్ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. లక్ష రూపాయలు కాకుండా ఇరవై వేలు మాత్రమే ఇవ్వగలనని చెప్పిన లక్ష్మణ్ నాయక్ తదనంతరం ఎసిబి అధికారులకు అశ్రయించడం జరిగింది. కాగా లక్ష్మణ్ నాయక్ ఏసీబీ అధికారులు అందించిన 20వేల రూపాయల నోట్లను రంజిత్ కుమార్ కు ఇస్తుండగా ఎసిబి అధికారులు రంగంలోకి దిగి రేడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. 20 వేల డబ్బులు తిసుకోనే విషయంలో ఎస్ఐ రంజిత్ కుమార్ తో పాటు రైటర్ విక్రమ్ అతర కూడా ఉందని డిఎస్పి వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్



**తాండూరు ఏప్రిల్ 6(జనంసాక్షి) :** అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ హెచ్చరించారు.సిఐ తెలిసిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం ట్రాక్టర్ నెంబరు టిఎస్ 34జి8860 లో కాంజాపూర్ శివారు లోని కాగ్న నది నుండి తాండూర్ పట్టణంలోకి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మద్దూరి శ్రీనివాస్ తండ్రి సాయిలు, వయస్సు 27 సం, కులం ముదిరాజ్, ఆర్ ఓ కాంజాపూర్ అనే వ్యక్తి పైన తాండూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కసిరెడ్డి సింధూరెడ్డి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా భాజపా యువనేత, చందానగర్ వాసి కసిరెడ్డి సింధూరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్ శనివారం ఆమెకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా చందానగర్లో కసిరెడ్డి సింధూరెడ్డి మాట్లాడుతూ భారతీయ ఔన్నత్యం, భారతదేశ సమగ్ర అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యపడు తుందని, ఇదే విషయాన్ని తాను బలంగా నమ్ముతూ ఎంతో కాలంగా భారతీయ జనతా పార్టీలో పేద స్థాయిల్లో సేవలను అందించడం జరిగిందన్నారు. తన సేవలకు గుర్తింపుగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పదవి లభించిందని, ఇది తనకు ఆడంబరం కాదని, మరింత బాధ్యతాయుతంగా పార్టీ నిర్మాణం కోసం పనిచేయడానికి ఒక దిశా నిర్దేశంచేసే తారక మంత్రమని సింధు రెడ్డి అభివర్ణించారు. బిజేవైఎం విభాగంలో యువ మోర్చా మెరుగుదల కోసం ఖచ్చితమైన వ్యూహాలతో ముందుకు సాగుతానని, తనకు బిజెపి అనుబంధ సంస్థలు ఉన్నత స్థాయి పదవి లభించడానికి తోడ్పాటు అందించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్ కు సింధు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాసాని 'గళం' పార్లమెంట్‌లో విప్పాలి

### మాజీ కౌన్సిలర్ గణేష్ ముదిరాజ్



**మహేశ్వరం, ఏప్రిల్ 6 (జనం సాక్షి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు గళం పేదల కోసం పార్లమెంటు లో వినిపించాలంటే, కాసానిని భారీ మెజారిటీతో పార్లమెంట్ కు పంపాలని, మల్లాపూర్ మాజీ కాన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పదవి ఉన్న లేకపోయినా నిరంతరం పోరాటం చేసే చేవెళ్ల ప్రజల ముద్దుబిడ్డ మీ అందరి ఆశీర్వాదం కోసం మన ముందుకు వచ్చారు అని గణేష్ అన్నారు. పేదల పెన్నిధి, మంచి మనసున్న వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉండదన్నారు గణేష్. అందరూ టిఆర్ఎస్ పార్టీ కి ఓటేసి కాసానిని గెలిపించాలని కోరారు. తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బలపరిచిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గణేష్ ముదిరాజ్ కోరారు.



## భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**శంషాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతుప్ర గ్రామంలో 524, 525.. భుత్ కమిటీ అధ్యక్షుల అధ్యర్యంలో శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశం పై ఉన్న అభిమానంతో భారతీయ జనతా పార్టీ ఏర్పడిందన్నారు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షతో పార్టీ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మాజీ వర్డ్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం..



**కాప్రా, ఏప్రిల్ 6 (జనంసాక్షి)**

కాప్రా సర్కిల్ డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా పండుగ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కమలానగర్ విశాల్ పార్క్, కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం ,టిఎస్ఐఐసీ కాలనీ రౌండ్ బిల్డింగ్, ఈసీఐఎల్ బస్ టెర్మినల్, సోనీ సెంటర్, అరుణ్ కాలనీ జమ్మిగడ్డ తదితర ప్రాంతాలలో జెండా ఎగురవేసి పెద్దపెట్టున నినాదాలు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సురేష్ ధర్మకర్, కుంటల కిరణ్ కుమార్, దేవా, పరికపాటి సందీప్, సంగయ్య, కిషోర్ చారి, టి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జన జాతరకు తరలిన... జవహర్ నగర్ నేతలు



**జవహర్ నగర్, ఏప్రిల్ 6,జనం సాక్షి :** తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జన జాతరకు జవహర్ నగర్ నేతలు భారీగా తరిలారు. ఈ మేరకు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలతో కలిసి వెళ్ళారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినయకుమార్, రాజుయాదవ్, కోటేష్ గౌడ్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# చేవెళ్ల భారాస ఎంపీ అభ్యర్థి కాసానిని గెలిపించుకుందాం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** 10 సంవత్సరాల్లో భారాస చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయక డీలా పడిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం గండిపేట మండలం నార్సింగి లో బారాస నాయకుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల టిఆర్ఎస్ గా అప్పటి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, 10 సంవత్సరంలో భారాసలో ఎంపీగా గెలిచిన గడ్డం రంజిత్ రెడ్డి లు కెసిఆర్ పుణ్యాన ఇక్కడి ప్రజలు గెలిపించారని, పార్టీ ఓడిపోయినంత మాత్రాన పార్టీ నుంచి పారిపోవడం ఎంతవరకు ధర్మమని అది కూడా ఎమ్మెల్సీ కవిత అరెస్టు ఒకవైపు జరుగుతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం ఆయన నైతికత కే చెల్లు అని, భారాస అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఎంపీల టికెట్లు కావాలని ముగ్గురు, ముగ్గురు పోటీ పడ్డారని, పది సంవత్సరాల్లో పార్టీలో సంతోషంగా గడిపి కష్టకాలంలో పార్టీ కి మద్దతుగా నిలవాల్సిన సమయంలో పార్టీ వీడడం పట్ల ప్రజలు గమనిస్తున్నారని ఇదే ప్రజలు భాజపా కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తారన్నారు. గత పది సం.లో నియోజకవర్గంలో లక్షల కోట్లతో సిసి రోడ్లు ఇంటింటికి మంచినీళ్లు, డ్రైనేజీ సమస్యలు, స్మశాన వాటిక అభివృద్ధి పనులు జరిపించామని, వందరోజుల ప్రభుత్వంలో షాదీ ముబారక్, కళ్యాణ పథకాలు లక్ష్మి తులం బంగారం ఉచిత కరెంటు పథకాలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి, కరెంటు కోతలతో, నీళ్లు లేక మళ్లీ కరువు తెచ్చిందని ఆయన విమర్శించారు. 96 కులాల ను ఏకం చేసి బడుగు బలైన వర్గాల కోసం పాటుపడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కలిసికట్టుగా పట్టుదల తో గెలిపించుకోవాలని, ఈనెల 13న చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన భారాస బహిరంగ సభను విజయవంతం చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల అధ్యక్షుడు ఆర్. నరసింహ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, బి. రాందాసు ముదిరాజ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్ రావు ,పత్తి ప్రవీణ్, ఉషారాణి, అధ్యక్షురాలు పి.రూపారెడ్డి, అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏర్పుల కుమార్, రాజేష్ పాల్గొన్నారు

# చేవెళ్ళలో ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీలు తెస్తా

- అసలు ఏమాత్రం అందుబాటులో లేని నేత మాకు పోటీయే కాదు
- సంక్షోభం నుంచి సంక్షేమం కాంగ్రెస్‌తోనే దేశానికి దశా దిశ
- తుక్కుగూడ కాంగ్రెస్ జనజాతర సభలో ఎంపీ రంజిత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**మహేశ్వరం (జనంసాక్షి) :** చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలో ఆరు గ్యారంటీలకు అప్లయ్ చేసిన ప్రతి అర్హుడికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు తీసుకువచ్చేందుకు తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. తన ప్రాంతంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందేదాకా తాను నిద్రపోనని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తుక్కుగూడ కాంగ్రెస్ జనజాతర భారీ బహిరంగ సభలో ఎంపీ రంజిత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిషోడు ఈ దేశాన్ని మొత్తం ఊడ్చుకపోయిన తర్వాత పేదోల్లకు పట్టెడన్నం పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని, గాంధీ, నెహ్రూ కుటుంబమే అని చెప్పారు. సంక్షోభం నుంచి సంక్షేమం కాంగ్రెస్‌తోనే దేశానికి దశా దిశ దొరికిందని అన్నారు. తమ చేవెళ్ళ వైవిధ్యభరితమైందని చెప్పారు. ఎందుకంటే, తమ పార్లమెంట్ ప్రాంతం... హైదరాబాద్ నగరానికి కూరగాయలు, పూవ్వుల నుంచి సాఫ్ట్‌వేర్ దాకా ఎగుమతి చేస్తందని చెప్పారు. హైదరాబాద్ మహానగర వంటింట్ల కూరగాయలు, కూరలు మనయేనని దేవునింట్ల పూవ్వులు మనవేనని, కంప్యూటర్లలో సాఫ్ట్‌వేర్ కూడా మనవేనని నొక్కి చెప్పారు. తాను ఎంత అదృష్టవంతున్ని అయితే ఈ ఇంత గొప్ప నియోజకవర్గానికి ఎంపీని అవుతానని



గుర్తు చేశారు. అయితే, ఈ అదృష్టం చేవెళ్ళ ప్రజలు ఇచ్చిన అవకాశమని, అదే అదృష్టం ప్రతి చేవెళ్ళ బిడ్డ కళ్ళల్ల చూసేదాకా తాను ప్రజాక్షేత్రంలో ఉంటానని వివరించారు. ఒక టీచర్ 60 ఏండ్లకు రిటైర్ అయితడని, ఒక మిలిట్రీ సిపాయి 40 ఏండ్లకు రిటైర్ అయితడని, కానీ తనకు మాత్రం రిటైర్మెంట్ తన చేవెళ్ళలో ప్రతి ఒక్కరి కల్లలో ఆనందం చూసేవరకు అంటూ భావోద్వేగానికి గురవుతూ రంజిత్ రెడ్డి మాట్లాడారు. ఇక చేవెళ్ళ ప్రజలకు అందుబాటులో లేని నాయకుడితో తనకు ఏమాత్రం పోటీ కాదని రంజిత్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థికి చురకులంటించారు. బీజేపీ హయాంలో కేవలం ఒకరిద్దరు పెట్టుబడిదారులు మాత్రమే లబ్ధి పొందినట్టు తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తాను అభివృద్ధి, అందుబాటు వంటి నినాదాలతో బరిలో నిలిచానని ఈ సారి పంచసూత్రాలతో ప్రజల ముందుకు వస్తున్నట్టు వివరించారు. అవి అభివృద్ధి, అందుబాటు, విద్యా, వైద్యం, సంక్షేమం అని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి దాన్ని పేదలకు పంచడమే తన జెండా ఎజెండా అని స్పష్టం చేశారు.

## అటెండర్ కుటుంబానికి ముజీబ్ అండ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) మరొకసారి తన మానవత్వాన్ని చాటారు. యూనియన్ ఆఫీస్‌లో అటెండర్‌గా పనిచేస్తున్న ముహమ్మద్ లతీఫ్ ఆడపిల్ల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం చెక్కురూపంలో ఇచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా గృహకల్ప కార్యాలయంలో డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ.. మధ్యతరగతి కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులతో ఆడపిల్లలు చదువుకోలేకపోతున్నందుకు చింతిస్తున్నానని విచారం వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రుల పేరు మీద తోచినంత ఆర్థిక సహాయం చేయడంలో ఉన్న ఆనందంతో జీవితం ధన్యం అవుతుందని, ఇలాంటి కార్యక్రమానికి అందరూ ముందుకు రావాలని కోరారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా ఎన్ జి ఓ ఎస్ కాలనీలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , పార్టీ డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి , పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్ధన్ రావు పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం వైదేహి నగర్ లోని పార్కులో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించి రానున్న ఎన్నికల సందర్భంగా పార్టీ బలోపేతానికి, ఎన్నికల ప్రచారానికి ఏ విధంగా కార్యచరణ చేయాలని చర్చించడం జరిగింది.

## భవిష్యత్ బీజేపీదే : అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం (జనంసాక్షి) :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బడంగ్పేట్ కార్పొరేషన్ బాలాపూర్ లో జరిగిన బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ దేశం కోసం – ధర్మం కోసం పని చేసే పార్టీ కావడం వల్లే దేశ ప్రజల చూపు ప్రధాని మోడీజీ వైపు ఉందన్నారు.అధికారం గురించి పాకులాడల్సిన పని లేదన్నారు. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ లో కేవీఆర్ – ఢిల్లీలో 3వ సారి నరేంద్రమోడీ కాషాయం జెండా ఎగరేయటం ఖాయం అన్నారు. బూత్ అధ్యక్షులు, కార్యకర్తల బలమే బీజేపీకి శ్రీరామరక్ష అన్నారు అందెల. మోడీజీని చూసి ఓట్లు అడిగితే ఇతర పార్టీలకు ప్రధాని అభ్యర్థి పేరు చెప్పే దమ్ము లేదన్నారు శ్రీరాములు యాదవ్. ఈ సందర్భంగా దశాబ్దాలుగా పార్టీకి సేవ చేస్తున్న సీనియర్లను సన్మానించారు. అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూత్ అధ్యక్షులు కొంతం సంపత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో జీవిస్ జోరాల ప్రభాకర్, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి, గుండె నాగార్జున, పన్నాల భార్గవ్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, స్వీకృత్ రెడ్డి, రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం, గణేష్, గడ్డం జగన్, అరవింద్, భాను తేజ, బబ్లూ, కమలకుమార్, బంద్యాల శంకర్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి ఏప్రిల్ 06(జనంసాక్షి ):** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి శనివారం జన్మదిన వేడుకలు ఘనంగా పురస్కరించుకొని ఈ సందర్భంగా ఆశ్రయ అనాధ శరణాలయంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృద్వి ఆధ్వర్యంలో వృద్ధులతో మరియు చిన్న పిల్లలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశం, రమేష్ ఆంజనేయులు చౌదరి, సందీప్, రమాకాంత్, పూర్ణ , కరుణాకర్ పాల్గొవడం జరిగింది.



## శంకర్పల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నర్సింలు



**శంకర్పల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** శంకర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎల్లకొండ నర్సింలు ను శంకరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్ నియమించారు. నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎల్లకొండ నర్సింలు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలను ప్రతాపరెడ్డి, శంకర్పల్లి మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ,నేషనల్ కౌన్సిల్ మాజీ మెంబర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్, శంకరపల్లి బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా,చేవెళ్ల అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి (జనంసాక్షి) :** దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని మల్కాజిగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వినాయక నగర్, నేరెడ్ మెట్, మల్కాజిగిరి చౌరస్తాలలో బిజెపి జెండాను ఎగరవేసి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1980 ఏప్రిల్ 6న పార్టీని ఏర్పాటు చేసి నాడు మచ్చలేని దేశ ప్రజలు ప్రేమించే నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయిని అధ్యక్షులుగా నియమించుకున్నారు. నాటినుండి నేటి వరకు ఎన్నో ఎత్తుపాల్లాలను అధిగమించి దేశ ప్రజల ఆశీర్వాదం పొంది 2014లో మోదీ నాయకత్వంలో అధికారులకు వచ్చింది.ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది.ఇంకా ఈ పార్టీ ఎదగాలని, అన్ని స్థాయిల్లో ప్రజల ప్రేమను పొంది, విజయాలు సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ సి రాంచందర్ రావు, బీజేవైఎం మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్, వడ్డే సుబ్బారావు, అంజలి,ఓం ప్రకాష్, సంతోష్ తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కలిసి కట్టుగా.. ఒకే జట్టుగా...



## జోడెడ్లలాగా గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం రంజిత్‌రెడ్డి

అంతర్గత సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు..

ఆర్‌ఆర్ గెలుపు కోసం ఐక్యంగా కదులుతున్న కాంగ్రెస్ శ్రేణులు

### గెలుపు బాధ్యతను భుజానేసుకున్న స్పీకర్

**చేవెళ్ల (జనంసాక్షి) :** ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క అన్నట్టు చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి తనదైన సమన్వయం, తనకే సాధ్యమైన శైలితో ముందుకెళుతున్నారు. పార్టీలో అంతర్గత సమస్యలు, అలకలను గుర్తిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకెళుతున్నారు. ఈ క్రమంలో ఆయన గెలుపు కోసం అక్కడి హస్తం నేతలు, కార్యకర్తలు అహర్నిషలూ కృషి చేస్తున్నారు. రంజిత్ రెడ్డి విజయమే లక్ష్యంగా వారు ముందుకు కదులుతున్నారు. తాజాగా వికారాబాద్ తోపాటు మరికొన్ని ప్రాంతాల్లో నిర్వహించిన అంతర్గత సమావేశాల్లో నేతలు గుస్సా అయ్యారు. అధిష్టానం నిర్ణయాన్ని స్వాగతిస్తూనే... గతంలో తమకు ఎదురైన కొన్ని అనుభవాలను వారు ప్రస్తావించారు. వాటన్నింటికీ గల కారణాలను సహేతుకంగా వివరిస్తున్న రంజిత్... అలాంటి అంశాలు మున్ముందు పునరావృతం కాకుండా చూస్తామంటూ భరోసానిస్తున్నారు.

వాస్తవానికి రంజిత్ రెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకూ బీఆర్ ఎస్ లో క్రియాశీలక నేతగా, ఎంపీగా ఉన్నారు. అయితే రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీ గ్రాఫ్ ప్రజల్లో భారీగా పడిపోవటం, క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ బలం రోజురోజుకూ పెరిగిపోతూ ఉండటం తదితర పరిణామాలతో ఆయన కారు పార్టీకి గుడ్ బై చెప్పి... కాంగ్రెస్‌లో చేరారు. ఈ క్రమంలో ఎప్పటి నుంచే హస్తం పార్టీ కోసం పని చేస్తున్న కొందరు నాయకులు, వారి కార్యకర్తలు కొంత నొచ్చుకున్న సంగతి విదితమే. అయితే వారి మనోభావాలను పరిగణనలోకి తీసుకున్న రంజిత్ రెడ్డి... ఓపిగ్గా ప్రతీ విషయాన్ని చర్చిస్తూ, వారి అభిమానాన్ని చూరగొంటున్నారు. తాను కాంగ్రెస్‌లోకి కొత్తగా వచ్చినా, అందరి వాడిననే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. గతంలో బీఆర్‌ఎస్‌లో ఉన్నప్పుడు కూడా ఎంపీగా ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కలుపుకుని పోయిన వైనాన్ని, వారి సమస్యలను పరిష్కరించిన తీరును వివరిస్తున్నారు.



మరోవైపు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేవెళ్ల లోక్‌సభపై సమీక్ష నిర్వహించి, నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి శషబిషలు, మనస్పర్థలు లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేయాలనీ, తద్వారా రంజిత్ రెడ్డిని గెలిపించాలంటూ ఆయన ఆదేశించిన సంగతి తెలిసిందే. చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగిరితే, ఆ తర్వాత అందరి సమస్యలూ పరిష్కారమవుతాయంటూ సీఎం భరోసానిచ్చారు. మరోవైపు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గమైన వికారాబాద్ కూడా చేవెళ్ల లోక్‌సభ పరిధిలోనే ఉండటంతో ఆయన రంజిత్ గెలుపును భుజాన వేసుకున్నారు. తన నియోజకవర్గంతోపాటు ఇతర అసెంబ్లీ సెగ్మెంట్లలోని ప్రతీ నాయకుడు, క్రియాశీలక నేతలతో సమావేశాలు జరుపుతూ రంజిత్ ను గెలిపించాలంటూ సూచిస్తున్నారు.

మరోవైపు సీఎం రేవంత్ నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో సైతం చేవెళ్లకు సంబంధించిన అనేకాంశాలను ప్రస్తవిస్తూ రావటం రంజిత్‌కు అదనపు బలాన్ని తీసుకొస్తోంది. క్షేత్రస్థాయిలో అందరి అభిప్రాయాలు, సర్వేల ఆధారంగానే పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థులను నిర్ణయించిందని ఆయన స్పష్టం చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఆ క్రమంలో చేవెళ్ల కు రంజిత్ రెడ్డిని అభ్యర్థిగా నియమించామంటూ ఆయన తెలిపారు. అన్ని రకాలుగా ఆలోచించే చేవెళ్లలో రంజిత్‌ను బరిలోకి దింపామనే సీఎం మాట... నేతలు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. ఈ రకంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జోడెడ్లలాగా చేవెళ్ల ఎంపీ స్థానంలో విజయాన్ని కైవసం చేసుకునేందుకు అహర్నిషలూ కృషి చేస్తున్నారు.

## దేశ ప్రజల ప్రయోజనాల కోసమే భాజపా



**తాండూరు ఏప్రిల్ 6(జనంసాక్షి)** దేశ ప్రజల ప్రయోజనాల కోసమే భారతీయ జనతా పార్టీ అని జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ పేర్కొన్నారు. శనివారం తాండూర్ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ అవిర్భవ దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మేరా బూత్ సబ్సే మజుభుత్ అనే నినాదం కింద పట్టణ బీజేపీ దళిత మోర్చ అధ్యక్షుడు లాలుప్రసాద్ ఆధ్వర్యంలో పాత తాండూర్ బూత్ అధ్యక్షకార్యదర్శులతో కలిసి టిఫిన్ బాక్స్ తెచ్చుకొని టిఫిన్ తినడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షా కార్యదర్శులతోపాటు జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ,జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి జుంటిపల్లి వెంకట్ పాల్గొన్నారు.

## ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఎత్తుబార్‌పల్లి గ్రామ కమిటీ



**మొయినాబాద్ (జనం సాక్షి) :** ఎత్‌బార్‌పల్లి గ్రామంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏనుకున్న సందర్భంగా బేగరి రాజు చేతుల చేతుల మీదగా సంఘం రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం బోధించు! సమికరించు పోరాడు అని నినాదంతో పనిచేస్తుందని, ఈ సంఘంలో దళితులే కాకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలు అందరూ ఉంటారని అందరిని కలుపుకుపోవాలని 1977లో సంఘం రిజిస్ట్రేషన్ ఏర్పడి నేటికీ రాష్ట్రంలో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగి ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తూ పూలే ,అంబేద్కర్ ఆశల కోసం వారి అడుగుజాడల్లో నడుస్తున్నటువంటి యువతను చైతన్య పరుస్తూ చెడుమార్గం వైపు వెళ్లకుండా విద్య అనే ఆయుధాన్ని విద్యతోటే సమాజాన్ని మార్చగలమని చెప్పినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడలు నడవాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎతుబార్పల్లి మాజీ ఉపసర్పంచ్ మేక గూడం బిక్షపతి సంఘం అధ్యక్షుడు మల్లని మహేష్ ఉపాధ్యక్షులు మల్లని శ్రీనివాస్, సునిగంటి నరేందర్, రాయి కంటి విజయ్, మాలని జగదీష్ పాల్గొన్నారు.



గౌతమ్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, నేరెడ్‌మెట్, మల్కాజిగిరి, పివిఎన్ కాలనీ చౌరస్తా నుండి తుక్కుగూడలో జరిగే జనజాతర సభకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీ అభిమానులు,నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతిష్ కుమార్, వైనాల ప్రవీణ్, సంతోష్ రాందాస్, బాల్ రాజ్ యాదవ్, మోహన్ రాజ్, రాంచందర్, కన్నే మల్ల నాగరాజు, పివి సత్యనారాయణ, సిరిగిరి రాజు, శంకర్, రఘు యాదవ్, నరేష్, ఇస్తారి సుమలత యాదవ్, పుష్ప లత, కనక లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి (జనంసాక్షి)**

# ప్రభుత్వాలు మారిన సమస్యల తీరు మారలే : ఎంపీటీసీ అశోక్

**గ్రామపంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు తిరిగినా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు**

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక మనసు చంపుకొని కొనసాగుతున్నాం**

**ఏమీ చేయనప్పుడు ఎంపీటీసీలు ఎందుకు? : వైస్ ఎంపీపీ సుజాత**

**శామీర్‌పేట మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీల ఆవేదన**

**శామీర్‌పేట, (జనంసాక్షి ) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం శామీర్‌పేట ఎంపీపీ దాసరి ఎల్లుబాయి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమా వేశం జరిగింది. ప్రజల ఆశీర్వాదంతో ఎంపీటీసీలుగా గెలిచి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఏమి చేయలేకపోయామని, ఏ ఒక్క గ్రామంలో ఏ ఒక్కరికి న్యాయం చేయలేకపోయామని ఎంపీటీసీలు ఆవేదన చెందారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక మనసు చంపుకొని ప్రజా ప్రతినిధులుగా కొనసాగడం సిగ్గుచేటుగా ఉందన్నారు. తమను ప్రజలు ఎంపీటీసీలుగా ఎందుకు ఎన్నుకున్నారో, తాము ఎందుకు గెలిచామో, ప్రజలకు ఏమి చేశామో అర్థం కావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. అలియాబాద్ గ్రామంలో అనుమతి లేకుండా రోడ్డు పక్కన ఇండ్ల మధ్యలో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం, ఆ ఫంక్షన్ హాల్ కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంపై అధి కారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా



ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వ సభ్య సమావేశానికి కేవలం ఫోటోలు దిగడానికి రావాలా అని వారు ప్రశ్నించారు. గ్రామంలో ఏమి చేయలే నప్పుడు ఎంపీటీసీలు ఎందుకు, ఎంపీటీసీ వ్యవస్థను రద్దు చేయాలని ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. తుర్కపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా చిన్న అద్దె గదిలో అంగన్వాడి పాఠశాల కొనసాగుతుందని, గతంలో అంగన్వాడి స్కూల్ కోసం సర్వే నెంబర్ 147 లో స్థలం కేటాయించారని, సర్వే చేసి ఆ స్థలాన్ని ఎంపిటిసీలకు అప్పగిస్తే స్వంత ఖర్చులతో అంగన్వాడి భవనాన్ని నిర్మిస్తానని వైస్ ఎంపీపీ సుజాత ఎమ్మార్వో ను కోరారు. ప్రజల కోసం ఏమి చేయలేని తాము, ఈ ఒక్క పని అయినా చేయ్యాలని ఆశ పడుతున్నానని తెలిపారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ సోమవారం సర్వే చేయించి స్థలాన్ని అప్పగిస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖలతో కోఆర్డినేట్ చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిడిఓ మమతా బాయ్ సూచించారు. సమావేశంలో జడ్పిటిసి అనిత, ఎంపీడీఓ మమతా బాయ్, ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, అడిషనల్ డీఈ అర్చన, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు కోడూరి అశోక్, సగ్గు శ్రీనివాస్ యాదవ్, మౌనిక, సింగిరెడ్డి ఇందిర, ఆల ఇందిర, పంచాయతీ కార్య దర్శులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ తెలంగాణ జన జాతరకు జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో భారీగాతరలిన కాంగ్రెస్ శ్రేణులు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ లేదా రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న ' తెలంగాణ జన జాతర ' బహిరంగ సభకు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. నియోజకవర్గంలో నుండి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గ, డివిజన్ స్థాయి నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పరిధి తుక్కుగూడ సభకు భారీ కాన్వాయ్, ర్యాలీలుగా తరలివెల్లగా జగదీశ్వర్ గౌడ్ జెండా ఊపి ర్యాలీని లాంచలంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకోసం ఓవైపు తన గొప్ప మనసును చాటుకుంటూనే మరోవైపు తన రాజకీయ చతురతను గొప్పగా ఆవిష్కరిస్తున్న జనం మెచ్చిన నేత అని వాలిదాసు పేర్కొన్నారు. మొదటి నుండి సాధారణ జీవితాన్ని గడపడంతోపాటు సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో ముందుకు సాగడం తెలిసిందేనన్నారు. రాష్ట్ర సంక్షేమం, పేదల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ రానున్న ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతారని జగదీశ్వర్ గౌడ్ ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలతోపాటు 6 గ్యారంటీల హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని జీవితంలో మరింత ఎత్తుకు ఎదగాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జగదీశ్వర్ గౌడ్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఆయా డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డేతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు

### పాఠశాల ప్రిన్సిపల్ కె. వాణి ప్రసాద్




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** విద్యార్థుల్లో ఎంతో సృజనాత్మకత అంతర్లీనంగా దాగి ఉంటుందని... దానిని గుర్తించి వెలికి తీయడం ద్వారా ఆ విద్యార్థుల ద్వారా అద్భుతాలను సృష్టించడంతోపాటు భవిష్య సమాజానికి గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి ఆస్కారం కలుగుతుందని శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కె. వాణి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో ప్రైమరీ స్థాయిలో శనివారం ' గ్రాడ్యుయేషన్ దే' ను నిర్వహించారు. ఆద్యంతం అంగరంగ వైభవంగా కార్యక్రమం కొనసాగడంతో పాటు పలువురు విద్యార్థులు తమను తాము పరిచయం చేసుకుంటూ తమ జీవిత కళలను, లక్ష్యాలను బహిర్గతం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఆహుతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో శ్రీ చైతన్య పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ కోలాహలంగా కనిపించడం విశేషం. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె. వాణి ప్రసాద్ మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో విద్యార్థులు పరిశీలనాత్మక గుణాన్ని కలిగి ఉంటారని... తాము తెలుసుకున్న, స్వీయ అనుభవంతో కూడిన పరిశీలనను ఆచరణలో పెట్టి ఫలితాలను పోల్చుకోవడం జరుగుతుందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం తాము ప్రైమరీ స్థాయిలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దే ను నిర్వహిస్తూ వారిలోని సృజనాత్మకతకు మెరుగులు దిద్దే ప్రయత్నం చేస్తుంటామన్నారు. గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థులు దుస్తుల ధారణ, హావభావాలు, వ్యవహార శైలి ఎంతో హుందాగా, పరిణితితో కూడిన గ్రాడ్యుయేట్లు ప్రవర్తించే తీరును తలపిస్తుందన్నారు. దీనికి తోడు ప్రతి విద్యార్థి తమ కలలను, లక్ష్యాలను అందరి ముందు బహిర్గతం చేయడం ద్వారా తమ ఆశయ సాధనకు మరింత బలమైన పునాదిని నిర్మించుకోవడానికి గ్రాడ్యుయేషన్ డే ఒక గొప్ప వేదిక వాణి ప్రసాద్ అభివర్ణించారు. ఇందులో భాగంగా గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు, మెమెంటోలను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. లావణ్య, ప్రైమరీ ఇన్చార్జి డి. మాధవి, డీన్ శివ నారాయణ, అసిస్టెంట్ డీన్ సత్యనారాయణ, ఐకాన్ ఇన్చార్జ్ అశోక్ రెడ్డి, సి బ్యాచ్ ఇన్చార్జి సృజన తదితరులు పాల్గొన్నారు.




## చర్లపల్లి పారిశ్రామికవేత్తలు ఈటెలతో ఆత్మీయ సమ్మేళనం




**కాప్రా, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** మెడిన్ఇండియా మెకిన్ఇండియా నినాదంతో దేశంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడికి దక్కుతుందని మాజీమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం చర్లపల్లి ఐలా, చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఫేజ్ 1,2,3ల అధ్వర్యంలో చర్లపల్లి అడిటోరియంలో ఏర్పాటు చేసిన పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమ్మేలనంలో చర్లపల్లి ఐలా అధ్యక్షుడు జక్క రోషిరెడ్డి, మాజీ ఎమ్మేల్యే ఎన్వీఎస్ఎన్ ప్రభాకర్లతో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పారిశ్రామికవేత్తలను పరిచయం చేసుకుని వారితో మాట్లాడారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధితో పాటు దేశరక్షణ బిజెపితోనే సాధ్యమని దేశంలో బిజెపి ప్రభుత్వ హయంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో నేషనల్ హైవేలను మూడు రెట్లు పెంచారని తెలిపారు. అలాగే సింగిల్ లైన్లతో నడుస్తున్న రైల్వేను డబుల్ త్రిబుల్ లైన్లుగా మార్చడంతో పాటు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో వేగంగా వేల్లే వందేభారత్ రైల్లను తీసుకువచ్చరని అన్నారు. 2014కు మందు దేశంలో 75 ఎయిర్ పోర్టులు ఉంటే నేడు 150కి పెంచిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. దేశానికి విదేశి మారకద్రవ్యం నిలువలు పెంచడంలో పారిశ్రామికవేత్తల సేవలు వేలకట్టలేనివని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికరాయితీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తు అండగా నిలుస్తుందని తెలిపారు. నరేంద్ర మోడి ప్రధానమంత్రిగా మాటలతో కాకుండ పనిచేసి చూపించారని మరోసారి నరేంద్రమోడిని ప్రధానమంత్రి చేసుకుని మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. సుమారు 1500 వందల కోట్లతో సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, చల్లపల్లి, రైల్వేస్టేషన్ల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తనను మల్కాజిగిరి ఎంపిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఐలా చైర్మాన్ జెక్క రోషిరెడ్డి, మాజీఎమ్మేల్యే రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎన్వీఎన్ఎన్ ప్రభాకర్లు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షులు మనోహర్ రాజు, గోవిందరెడ్డి రమేష్, ఐల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, హనుమాన్ ప్రసాద్ టిప్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి గోపాల్ రావు పారిశ్రామికవేత్తలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమంలో నవీన ఆదర్శ విద్యార్థులు



**కొడంగల్ ఏప్రిల్06(జనం సాక్షి):** కొడంగల్ శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 44వ బ్రహ్మోత్సవ భాగంగా సంస్కృతిక కార్యక్రమంలో నవీన ఆదర్శ ప్లే హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆడుతా పాడుతు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులని విద్యార్థులు అబ్బురపరిచారు.ఆలయ ధర్మకర్తలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమములో ప్రిన్సిపల్ డివి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష స్కూల్ చైర్మన్ డాక్టర్ అనిల్ రాజ్, శృతి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారాసకు సామా ఇంద్రపాల్ రెడ్డి రాజీనామా



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం భారాస సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం ఉప్పర్పల్లిలోని ఆయన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల చేతనే రాజీనామా చేస్తున్నట్టు, రాజీనామా పత్రాన్ని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశాన ని తెలిపారు .2018 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు పార్టీలో క్రియాశీల పాత్ర పోషించి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకాష్ గౌడ్ విజయంలో తనదైన పాత్ర పోషించారు. తన రాజకీయ భవిష్యత్తు త్వరలో మీడియా ముఖంగా వెల్లడిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేసు నరసింహారెడ్డి, వై. మోహన్ రెడ్డి, దయానంద్ గౌడ్, పింజర్ల సుమన్, అయ్య డప్పు భూపాల్ రెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం.. ఓ యువకుడి దుర్మరణం

### మరో యువకుడికి తీవ్ర గాయాలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** ఎంతో ఉత్సాహంతో తన మిత్రుడితో కలిసి వెల్లి సెల్ఫీ ఫోటోలు తీసుకుంటున్న తరుణంలో అతివేగం... నిర్లక్ష్యంతో కూడిన వాహన డ్రైవింగ్ ప్రమాద రూపంలో మృత్యు ఘంటికలను మ్రోగిస్తూ ఓ యువకుడిని బలి తీసుకోగా మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మాదాపూర్ జోన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... యూసఫ్ గూడ పర్వత్ నగర్ ప్రాంతానికి చెందిన ఎస్ అనిల్ కుమార్ (27) వృత్తిరీత్యా డిసిఎం డ్రైవర్. ఇతను తన మిత్రుడు కే అజయ్ తో కలిసి మాదాపూర్ దుర్గం చెరువు పరిధి కేబుల్ బ్రిడ్జి వద్ద రాత్రి 12:30 గంటల సమయంలో సెల్ఫీ ఫోటోలు దిగుతున్నాడు. అయితే ఎపి 28 డివి 7999 నెంబర్ గల ఇన్నోవా కార్ అతివేగంగా నిర్లక్ష్యంతో కూడిన డ్రైవింగ్ తో వచ్చి అనిల్ కుమార్, అజయ్ లను బలంగా ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాల పాలైన అనిల్ కుమార్ మాదాపూర్ పేస్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ దుర్మరణం చెందాడు. కాగా అజయ్ సైతం తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఇన్నోవా వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడని, త్వరలోనే నిందితుడిని పట్టుకొని కేసును దర్యాప్తు చేస్తామని అధికారులు తెలిపారు. అనిల్ కుమార్ బావమరిది సునీల్ కుమార్ ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసును నమోదు చేశారు.



## తుక్కుగుడా కాంగ్రెస్ జనజాతర మహాసభకు బయలుదేరిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు

**చేవెళ్ల, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :**
దేశ భవిష్యత్తును మార్చే కాంగ్రెస్ మేనిఫెస్టో తెలంగాణ గడ్డపై నుంచి విడుదల చేయడం గర్వకారణం అని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి శైలజఆగిరెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు సమతవెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జన జాతర కార్యక్రమంలో పాల్గొనేందుకు చేవెళ్ళ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మడలంలోని ముడిమ్యల గ్రామంలో గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జనజాతర సభకు కాంగ్రెస్ నాయకులుతో భయలు దేరారు, చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీ లు, జెడ్పీటీసీలు, సర్పంచ్ లు కాంగ్రెస్ ముఖ్యనాయకులు ఆధ్వర్యం లో కాంగ్రెస్ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా తుడిచిపెట్టడం ఖాయమన్నారు.




అలాగే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించి చేవెళ్ల గడ్డపై పార్టీ జెండాను తప్పకుండా ఎగరవేస్తామని అన్నారు. అనంతరం కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజి సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, మల్గారి మల్లారెడ్డి తదితరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## తాండూరు వీరశైవ సమాజాన్ని చిన్న బిన్నము చేయడానికి కుట్ర

**తాండూరు ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** తాండూరు వీరశైవ సమాజాన్ని చిన్న బిన్నము చేయడానికి కుట్ర జరుగుతుందని సమాజం సభ్యులు ఖండించారు. శనివారం పట్టణ సమీపంలో ని వీరశైవ సమాజం కళ్యాణ మండపంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమాజం అధ్యక్షులు ఆర్.బస్వరాజ్, ప్రధాన కార్యదర్శి లింగదళ్ళి రవికుమార్ మాట్లాడుతూ వీరశైవ సమాజం ఏర్పడి సుమారు 75 సంవత్సరాలు అవుతుందన్నారు. సమాజం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక పేరున్న సమాజం. నాటి నుండి నేటి వరకు అందరు సభ్యుల సహకారంతో అబివృద్ధి , పద్ధతి ప్రకారం, ఎన్నికల పద్ధతి ద్వారా మన సమాజ సభ్యులను ఎన్నుకొంటున్నాము వారు మన సమాజమును ఎంతో కష్టపడి సమాజమును అభివృద్ధి చేస్తున్నారు. బాగానే నడుపుతున్నారు. మరి ఇది ఏ సమాజము మాకర్థం కావటం లేదు. దీన్నిబట్టి ఏమి అర్ధమవుతుందంటే మన గురువులైన గురు జంగములను, లింగాయతులను వేరుచేయుటకు పుట్టిన సంఘంలా అని ప్రశ్నించారు. దయచేసి అర్థం చేసుకొండి. అయ్యా మన వీరశైవసమాజములో గురు జంగములు ,లింగాయతులు కలసి ఉన్న మన సమాజంలో ఓర్వలేక కొంత మంది తమ స్వార్థం కోసం, మన సమాజాన్ని చిన్న బిన్నము చేయడానికి కంకణం కట్టుకున్నారు .కావున వారి మాటలను నమ్మవద్దని కోరారు. వీరశైవ సమాజము



తప్ప వేరే ఏ సమాజమును నమ్మవద్దన్నారు. తాండూరులో ఇటీవల వాట్సాప్ గ్రూపులలో లింగబలిజ సంఘము తాండూరు అని ఏర్పడ్డ సంఘమునకు ,మన సమాజమునకు ఎలాంటి సంబంధము లేదు. దయచేసి గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘము సభ్యులకు మా విన్నపము ఏమిటంటే ,ఇటువంటి సంఘాలను వెంటనే రద్దు చేసి తాండూరు పట్టణ వీరశైవ సభ్యుల అనుమానాలకు తావులేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాజం సభ్యులు గౌరవ అద్యక్షులు వాలి శాంతు కుమార్, ఉపాధ్యక్షులు సద్దిగి భద్రప్ప, సహాయ కార్యదర్శి ఆబుళం సంపత్ కుమార్, కోశాధికారి వాలి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు నిర్ని చంద్రశేఖర్,గణాపూర్ శంకర్, గంగా శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

### విద్యార్థుల అభివృద్ధి కోసం మెటిరియల్ ఎక్సిలెన్స్
## ఎంతో అవసరం అల్ట్రాటెక్ సిమెంట్ ప్రతినిధి అవిజిత్ చక్రవర్తి

**మొయినాబాద్,ఏప్రిల్ 06,(జనం సాక్షి):**
సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు స్థిరమైన మంచి నైపుణ్యం పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో విద్యా జ్యోతి ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ద్వారా శిక్షణ ఇవ్వడం విద్యార్థుల అభివృద్ధి కోసమేనని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ప్రతినిధి అవిజిత్ చక్రవర్తి అన్నారు. శనివారం మండల పరిధిలోని అజీజ్నగర్ చౌరస్తాలో గల విద్యాజ్యోతి ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో సుస్థిర నిర్మాణ పద్ధతులు, మెటిరియల్స్లో తెలంగాణలో మొట్టమొదటి సారిగా ఈ కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ప్రతినిధి అవిజిత్ చక్రవర్తి పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యా జ్యోతి ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యొక్క సివిల్ ఇంజనీరింగ్ విభాగం శిక్షణ పొందిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. స్థిరమైన మంచి నిర్మాణం వైపు ఇంజనీరింగ్ ప్రాక్టీస్ చేసే అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్తో కలిసి స్థిరమైన నిర్మాణ పద్దతులు, పదార్థాలు అత్యుత్తమ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ప్రారంభించడం గర్వించదగ్గ విషయమన్నారు.



విద్యార్థుల భవిష్యత్తు, అభివృద్ధి కోసం కళాశాల చేస్తున్న శిక్షణ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో మెరుగైన నైపుణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వి.వి. జాన్, డాక్టర్ రాంచంద్ర, ఎన్.శ్రీనివాసరావు సుస్థిర నిర్మాణ పద్ధతుల్లో నిజసమయ అంతర్దృష్టులను వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాయిబాబారెడ్డి, అనురాగ్ విశ్వవిద్యాలయ ఎసిఎల్టి డైరెక్టర్ అనురాగ్ పల్లా, విద్యా జ్యోతి కళాశాల డీన్ డాక్టర్ పద్మజ, అకాడామిక్ కోఆర్డినేటర్ జి. శ్రీలత, కళాశాల ఏవో వెంకటాచలం, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వల్లవిభద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల మునిసిపల్ నూతన చైర్మన్‌గా మరి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :**
ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని మున్సిపల్ నూతన చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతన చైర్మన్గా మర్రి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కామన్న యాదగిరి ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఇప్పుడు కౌన్సిలర్ల మంతా ఒక్కదాటికి వచ్చామని, ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని, రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా



తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులు కావ్యకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కందవాడ గ్రామంలో కమలం జెండా ఆవిష్కరణ.



**చేవెళ్ల ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మండల బిజెపి ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కందవాడ గ్రామంలో కమలం జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ...1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని 43 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. జాతీయ వాదం భారత సాంస్కృతిక సంప్రదాయం ప్రజల రక్షణ సంక్షేమమే ప్రధాన ఏజెండాగా దేశ ప్రజలతో కలిసి ముందుకు సాగడం గర్వకారణం అన్నారు. దేశ భూగగానికి సమగ్రతకు ఎలాంటి భంగం వాటిలిన పార్టీ సహించదన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రజా సంక్షేమం జాతీయ వాదంతో మునుముందు బిజెపి పార్టీ మరిన్ని సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్గారి భుజంగా రెడ్డి భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. కందవాడ అనుబంద గ్రామమైన నారాయణదాసు గూడలో పార్టీ జెండా ఆవిష్కరణ నాయకులు శంకర్ సింగ్, మాల నరేష్ కుమార్ భూత్ అధ్యక్షులు శేరి బాల్ రెడ్డి, గిరిగళ్ల వెంకటేష్, మర్దన్ సుధాకర్ రెడ్డి, శేరి వెంకట్ రెడ్డి, చాకలి నవీన్, కేశపల మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ భీమయ్య,శేరి శివ రామిరెడ్డి, కావాలి రాజు, పాలమాకుల మహేశ్, నెరిగే మహేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు.

## పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎరగడం ఖాయం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజ్



**మొయినాబాద్,ఏప్రిల్ 06,(జనం సాక్షి):**
జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజ్ అన్నారు. శనివారం తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభకు రంగారెడ్డి జిల్లాలోని ఆయా మండలాల నుంచి మత్స్యకారు లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా అజీజ్నగర్ సమీపంలో మత్స్యకారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్ అందరికి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అత్యతిక మెజారీటితో కైవసం చేసుకుంటుందని తెలిపారు. జన జాతర సభకు అందరు తరలిరావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి రవీందర్రెడ్డి, రాందాస్, ఆంజనేయులు, మాడి జగన్మోహన్రెడ్డి, బంది నరహరి ముదిరాజ్, నారాయణపురం కరుణాకర్, ఎర్ర సదానందం, పంచలింగాల రాఘవరెడ్డి, జంగయ్య ముదిరాజ్, సిరిగిరి కృష్ణా, సుధీర్ రెడ్డి, పాపిరెడ్డి, సుభాష్రెడ్డి, రమేషమ్ముదిరాజ్, వీరారెడ్డి, గజానంద్ రెడ్డి, మాల శ్రీనివాస్, కొండకళ్ల భాస్కర్, కొండకళ్ల భిక్షపతి, శ్రీకాంత్ ముదిరాజ్, వెంకటేషముదిరాజ్, తొండుపల్లి సుధాకర్, కిట్టు పాల్గొన్నారు.

## రైతన్నలకు మద్దతుగా బీఆర్ఎస్ నిరసన దీక్ష.

**తాండూరు ఏప్రిల్ 6(జనంసాక్షి) :**
బీఅర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మరియు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈ యాసంగి సీజన్ నుండే ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని అలాగే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు



నష్టపరిహారం చెల్లించాలని, ఆత్మ హత్యలు చేసుకున్న రైతులకు నష్టపరిహారం కింద ఒక్కో రైతుకు 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతన్నలకు మద్దతుగా పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో బీఅర్ఎస్ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. రైతు బంధును సంపూర్ణంగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సీఎం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.